ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.06.2024 సమయం: 13-10 గంటలు

ముఖ్యాంశాలు

1. తన మంత్రి వర్గంలో అన్ని శాఖలకు సమర్థమైన మంత్రులున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
2. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో సుమారు 124 కోట్ల రూపాయలతో నిర్మించే అమృత్ 2 మంచి నీటి పథకానికి పలువురు రాష్ట్ర మంత్రులు ఈరోజు శంకుస్థాపన చేశారు.
3. ఆషాఢ బోనాల జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ ఏర్పాట్లూ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.
4. కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయబోయే న్యాయ చట్టాలలో జీరో ఎఫ్ ఐ ఆర్ ద్వారా బాధితులకు త్వరగా న్యాయం అందుతుందని నిపుణులు చెపుతున్నారు.

**రేవంత్ రెడ్డి**

తన మంత్రి వర్గంలో అన్ని శాఖలకు సమర్థమైన మంత్రులున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు పలు శాఖలకు మంత్రులు లేరని చేస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఈరోజు విలేకరలు సమావేశంలో మాట్లాడుతూ.... విద్యాశాఖ తన వద్దే ఉందని తెలుపుతూ... ఒక నిర్దిష్ట ప్రణాళికా ప్రకారం ముందుకెళ్తున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడి మంత్రులు మెరుగ్గా ఉన్నారో లేరో చూడాలని ఆయన ప్రతిపక్షాలకు సూచించారు. అభివృద్ధి పనుల కోసం మంత్రులు కేంద్ర మంత్రులను కలుస్తున్నారని ...ఆరు సంక్షేమ పథకాలను అమలు చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడానికి

నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అంశంపై మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి గౌరవానికి భంగం కలిగించకుండా చూసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**BKTDM MINISTERS**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో 124 కోట్ల రూపాయలతో నిర్మించే అమృత్ 2 మంచి నీటి పథకానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు ఈరోజు ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా కొత్తగూడెం పట్టణంలో తాగునీటి పైపులు ఏర్పాటు చేయడం, పైపు లైన్ల మరమత్తులు వంటివి ఈ పథకం కింద చేపట్టనున్నారు.
PTC BKTDM

**TUMMALA SEETARAMA PROJECT**
కాగా, జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు ఫేజ్ 1 లో భాగంగా ఏర్పాటు చేసిన మోటార్లను నిన్న రాత్రి ప్రయోగాత్మకంగా పరీక్షించారు. అశ్వాపురం మండలం బి.జి కొత్తూరు వద్ద నిన్న అర్ధరాత్రి సమయంలో సీతారామ ప్రాజెక్టు ఫేస్-1 పంప్ హౌస్ మోటార్ ను ఆన్ చేసి దిగువన ఉన్న కాలువలోకి నీటిని విడుదల చేశారు.
PTC BKTDM

**PONNAM ON MAHANKALI JATARA**
సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆషాఢ బోనాల జాతర కోసం అన్నీ ఏర్పాట్లూ సకాలంలో పూర్తి చేయాలని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈ ఉదయం ఆయన మహంకాళీ దేవాలయంలో ఉత్సవ ఏర్పాట్లను సమీక్షించారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. హైదరాబాద్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , పలువురు ప్రజా ప్రతినిధులు,

దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ , సెక్రటరీ హన్మంతరావుతో పాటూ పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

------MSL

**KONDA SUREKHA ON BONALU**

కాగా ......దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నిన్న బోనాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, ఆలయ కమిటీలతో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. జులై 7 నుంచి ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుఫున 28 ఆలయాలకు పట్టు వస్త్రాలు సమర్పించనున్నామని ఆమె వివరించారు.

DESK

**DHARANI REVIEW**

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ఈనెల 29న అన్ని జిల్లాల కలెక్టర్లతో చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిత్తల్ సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు నిన్న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎల్లుండి 9 జిల్లాల కలెక్టర్లతో , మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట మధ్య మిగతా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. ధరణిలో ఉన్న పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో పురోగతిని ఈ సందర్భంగా సమీక్షించనున్నారు.

DESK

**DAMODARA RAJA NARASIMHA ON OSMANIA HOSPITAL**

ఉస్మానియా ఆసుపత్రికి కొత్త భవనం నిర్మించే అంశం కోర్టులో ఉన్నందున తీర్పు రాగానే బిల్డింగ్ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనరసింహ తెలిపారు. ప్రభుత్వం కొత్త భవనం నిర్మించేందుకు కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో గాంధీ , ఉస్మానియా, హన్మకొండలోని కాకతీయ మెడికల్

కాలేజీలలో కొత్త హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఇప్పటికే నిధులు మంజూరు చేశామని మంత్రి చెప్పారు.

DESK

**ZERO FIR**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయబోయే న్యాయ చట్టాలలో జీరో ఎఫ్ ఐ ఆర్ ద్వారా బాధితులకు త్వరగా న్యాయం అందే అవకాశం ఉంది. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ 173 అండర్ సెక్షన్ 1 ప్రకారం, నేరం జరిగిన ప్రాంతంతో సంబంధం లేకుండా , నేరానికి సంబంధించిన ప్రాధమిక సమాచారాన్ని బాధితుడు ఏ పోలీసు స్టేషన్ లో అయినా ఫిర్యాదు నమోదు చేయవచ్చు. ఫిర్యాదు నమోదు చేసుకునే పోలీసు అధికారి బాధితుడి నుంచి సమాచారం తీసుకుని ఆన్ లైన్ ద్వారా సంబంధిత పోలీసు స్టేషన్ కు కేసును బదిలీ చేస్తారు. దీనివలన న్యాయవిచారణలో జాప్యాన్ని తగ్గించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెప్తున్నారు. ఒక వేళ అత్యాచార బాధితులు ఉంటే వారి ఆరోపణను నమోదు చేసుకున్న పోలీసు అధికారే ప్రాధమిక విచారణ జరిపి ఆయా పోలీసు స్టేషన్ కు పంపించే అవకాశం ఉంటుంది.

MSM

**NEW LAWS NIRMAL SP VOICE BYTE**

జులై 1వ తేది నుండి దేశ వ్యాప్తంగా అమలయ్యే కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క అధికారి , సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల చెప్పారు. జిల్లా పోలీసులందరికీ విడతల వారీగా ఈ చట్టాలపై శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందనీ ఆమె మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడారు. విలేకరి సాయన్నతో...

వాయిస్ బైట్

PTC NIRMAL

**REVANTH REDDY TOUR AT WARANGAL**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు వరంగల్ జిల్లా శాయంపేట హవేలీలోని కాకతీయ వస్త్ర పరిశ్రమను సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో నిన్న సాయంత్రం జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి పలు శాఖల అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించే టెక్స్టైల్ పార్క్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

**THAILAND UNIVERSITY**

థాయ్‌లాండ్‌కు చెందిన మేఘా విశ్వవిద్యాలయ వ్యవసాయ పారిశ్రామిక పాఠశాల , తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరస్పరం కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాయి. విద్యార్థులు, బోధకుల మార్పిడి కార్యక్రమాలతో దీనిని ప్రారంభించనున్నట్లు వెల్లడించాయి. ఈ మేరకు మేఘా విశ్వవిద్యాలయాల అధికారుల బృందం నిన్న తెలంగాణ వ్యవసాయ వర్సిటీని సందర్శించింది. యూనివర్సిటీ రిజిస్ట్రార్ రఘురామిరెడ్డి ఇతర ఉన్నతాధికారులతో బృందం ప్రతినిధులు సమావేశమై మేఘా విశ్వవిద్యాలయం చేపడుతున్న విద్యా కార్యక్రమాలు.. పండ్లు, కూరగాయలకు సంబంధించిన సాంకేతికత గురించి చర్చించారు.

DESK

**KMM JOB MELA**

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు యువజన , క్రీడాశాఖల ఆధ్వర్యంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఖమ్మం జిల్లా క్రీడల అధికారి సునీల్ చెప్పారు. ఖమ్మంలో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ , రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో 28న కూసుమంచి మండలం పాలేరులో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 60కి పైగా కంపెనీలు పాల్గొనే ఈ జాబ్ మేళా ద్వారా 5వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంకల్పించామని , ఏడో తరగతి నుంచి పీజీ విద్యార్హత కలిగి 35 ఏళ్ల లోపు వయస్సున్న వారు ఈ ఎంపికలకు అర్హులని పేర్కొన్నారు.

PTC, KHAMMAM

**JOB MELA**

తెలంగాణ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ , జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఎల్లుండి కొత్తగూడెంలో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనేవారు ఆన్లైన్లో ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని......కొత్తగూడెం క్లబ్లో జరిగే ఈ జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

DESK

**WEATHER RAINS**

రాష్ట్రంలోని పలు జిల్లాలలో వచ్చే వారం రోజుల్లో .. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు.. మరి కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సంబంధింత జిల్లాలకు అధికారులు ఎల్లో ఎలర్ట్ జారీ చేసారు. ఈరోజు ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సంచాలకులు తెలిపారు. రేపటి నుంచి ఉత్తర తెలంగాణ లోని పలు జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వివరించారు.

DESK

**PHC RESERVATIONS**

రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ప్రవేశాలలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు, ప్రభుత్వం నుంచి సహాయం పొందుతున్న ఇతర ఉన్నత విద్యా సంస్థలు బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం ఐదు శాతం కంటే తక్కువ సీట్లను రిజర్వ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తులకు ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశానికి ఐదేళ్ల గరిష్ట వయోపరిమితి సడలింపు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

DESK